
# ‘చనిపోయేందుకు మందివ్వండి!’

★ యం. యస్. చలం ★



పగలంతా రోగులతో అలసిపోయి సంధ్యాసమయాన గదిలో యేకాంతంగా విశ్రాంతి తీసుకుంటున్నాను. ఆకస్మికంగా యెవరో ఆగంతుకుడు గది తలుపులు తెరచుకుంటూ లోనికి ప్రవేశించి నా ఆతిథ్యంతో నిమిత్తం లేకుండానే యెదురుగా వున్న కుర్చీలో చతికిలబడి, జేబునుండి కొన్ని కరెన్సీ కాగితాలు తీసి నా ముందు వుంచి "డాక్టరుగారూ! మీరు నన్ను రక్షించాలి. సుఖంగా చనిపోయేందుకు యేదైనా మందిప్పించి పుణ్యం కట్టుకోండి!" అన్నాడు.

నేను ఆశ్చర్యపోయాను. అవును మరి-నేనీ వృత్తిలో ప్రవేశించిన లగాయతు అనేకమంది రోగులను చూచాను. కాని-వాళ్ళెవ్వరూ చనిపోయేందుకు మందివ్వమని కోరలేదు. వాళ్ళ ప్రాణాలను కాపాడమనే కోరారు. ఈ నాటికి ఈ యువకుడు మాత్రం నాకొక క్రొత్త అనుభవాన్ని కలిగించాడు. అతని కన్నుల్లోకి సూటిగా చూస్తూ "మీరు చనిపోయేందుకు యెందుకు సంసిద్ధులయ్యారో చెప్పగలరా?" అన్నాను.

"దానికి చాలా గాథ వుంది డాక్టరుగారూ! అందువల్ల మీకు ప్రయోజనం యేముంది? ఇవ్వగలిగితే చనిపోయేందుకు మందివ్వండి! లేకుంటే వెళ్ళిపోతాను" అంటూ లేవబోయాడు.

నేనాతని చేయిపట్టుకుని కూచోబెట్టి "మీ చరిత్రను తెలుసుకోవాలని నాకు కుతూహలం లేదు. మీరు యే పరిస్థితులను పురస్కరించుకొని చనిపోయేందుకు సిద్ధపడుతున్నారో ఆ పరిస్థితులు నాకు తెలియందే మీరు సుఖంగా చనిపోయేందుకు మందు నిర్ణయించటం నాకు అసంభవం! అందుకే మిమ్మల్ని అడిగాను. అన్యథా భావించకండి!"

"ఓ అదా సంగతి. అయితే వినండి డాక్టరుగారూ!" అంటూ అతడు ప్రారంభించాడు:

"నేను మూడేళ్ళ క్రిందట ఓ అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాను. ఆ అమ్మాయి యెర్రగా, సన్నగా అందంగా వుంటుంది. అసలు నాకు నల్లటి ఆడవాళ్ళంటే అయిష్టం. అందుకే నేనా పిల్లను కోరి పెళ్ళాడాను. ఆ పిల్ల శిరోజాలు వంకీలుగా యెంతో అందంగా వుండేవనుకున్నారు! నేనా అమ్మాయిని అమితంగా ప్రేమించాను. ఆ సంగతి చాలామందికి తెలుసు! బహుశా చాలా యెవ్వరూ భార్యలను అంత అమితంగా ప్రేమించరు కూడా నేమో! అయితే-అందమైన భార్యను ప్రేమించటం తప్పా? డాక్టరుగారూ?"

"లేదు. అది సహజమ్"

"భేష్ మీరు చాలా గొప్పవారు. సరిగా గ్రహించారు. ఆ తరువాత కథ వినండి: నేను ఆరు నెలల క్రిందట జ్వరపడ్డాను. చాలా గొప్ప జ్వరం. చనిపోతానని భయం వేసింది. చచ్చిపోవటం నాకు ఏమాత్రం యిష్టంలేదు. కారణం ఏమనుకుంటున్నారు? నా అందమైన భార్యను విడిచిపోయేందుకు మనస్కరించక కాదు. నా మరణానంతరం నా భార్య మరొకణ్ణి పెళ్ళాడి నాకు అప్రతిష్ట తెస్తుందేమోనని భయంచేత! ఈ భయం సహజం కాదా డాక్టరుగారూ? నిజంగా అలాజరిగితే పరలోకాన వున్న ఆత్మ యెంత బాధపడుతుందో మీకు తెలియదా? చెప్పండి డాక్టరుగారూ!"


"తెలుసు. చాలా బాధకలిగించే విషయమే!"

"భేష్. మీరు చాలా గొప్పవారు. సరిగా గ్రహించారు. తరువాత వినండి: నేను చనిపోయాక నా భార్య తిరిగి పెళ్ళిచేసుకుంటుందో లేదో తెలుసుకోవాలని నా మనస్సు ఆరాటపడింది. ఆమెను పిలిచి నేను చచ్చిపోయాక మళ్లీ పె

# TIMES HAVE CHANGED!





## & NOW



న్యూ కాలిబర్ 'ఇ'

నికల్ సిల్వర్ కేసు రు. 81

18 క్యారట్ సాలిడ్ గోల్డు రు. 240



గేట్ లూప్ రెక్ట్యాంగులర్

ఎవర్ బ్రైట్ స్టీల్ రు. 162

## కాలము మారినది

### అప్పటి ఇప్పటి కాలమాన యంత్రాలు

మన మెరిగి ఉన్నంతవరకూ కాలాన్ని కొలవడానికి సన్ డయాల్ మొట్టమొదటి పరికరము. సుమారు 800 బి. సి. లో అది ఉండెడిది. నాటినుండి ఇన్ని వందల ఏండ్లుగా కాలాన్ని సూచించే అనేక పరికరాలు ఒకదాని నొకటి త్రోసుకొని వచ్చాయి; నేడు ఇన్ని యుగాలుగా సమీకృతమైన మేధస్సు, నైపుణ్యము 'వెస్టెండ్' వాచీలలో పరిపూర్ణంగా ప్రతిఫలిస్తోంది.

కావలసినంత సరకు అందకపోవడం వల్ల ప్రకటితమైన అన్నిరకాలు సప్లయి కాకపోవచ్చును. కాని మా కవకాశమునుబట్టి, సరుకు పరిస్థితినిబట్టి ఇచ్చిన ఆర్డర్లను నిర్వహించెదము.

# WEST END WATCH Co.

*Bombay - Calcutta*

## వెస్టెండ్ వాచ్ కంపెని

బొంబాయి :: కలకత్తా

చేసుకుంటావా?" అని అడగాలనుకున్నాను. కాని అది చాలా తెలివితక్కువ ప్రశ్న అని వెంటనే గుర్తించాను. నేను ఆడదైన సిగ్గువిడిచి పెళ్ళి చేసుకుంటానని యెలా అంటుంది? నా అభిప్రాయాన్ని సూటిగా ఆమెకు చెప్పివేయాలనుకున్నాను. అంతమాత్రాన నా కోర్కెను నా తదనంతరం ఆమె పాలిసుందని నమ్మకంయేమిటి? యవ్వనంలో వున్న స్త్రీ తిరిగి పెళ్ళి చేసుకోకుండా వుంటుందని యెలా నమ్మటం? చెప్పండి డాక్టరుగారూ?"

"తప్పకుండా పెళ్ళాడుతుంది!"

"భేష్ మీరు చాలా గొప్పవారు. సరిగా గ్రహించారు. తరువాత వినండి: నేనొకనాడు ఆమెను దగ్గరగా పిలిచి రేపో మాపో చనిపోతానన్నాను. అలా అనవద్దంది. చావంటే నాకు భయంలేదనీ నీగురించే బాధపడుతున్నాననీ అన్నాను. నాగురించి మీరేమీ బాధపడకండి అంది. మీరు చనిపోయినా నాకేమీ ఫర్వాలేదు అన్నట్లుగా నాకామాట ధ్వనించింది! నేను చనిపోతే తిరిగి పెళ్ళి చేసుకుంటావుకదూ? అన్నాను. ఏమిటామాటలు అని నన్ను మందలించింది. అలా జరిగితే నాకు చాలా ఆనందంగా వుంటుందని బొంకాను. అలా చేయగలవా? అన్నాను. ఆమె మాట్లాడలేదు. చాలాసార్లు ఆమెను ఆమాటలనే రెట్టించి అడిగాను. తుదకు "సరే!" అంది. నేను హతాశుణ్ణి అయ్యాను. సరి అయిన ఆడది భర్త అడిగినంతమాత్రాన తిరిగి పెళ్ళాడుతానంటుందా? మాట్లాడరేం డాక్టరుగారూ!"

"యెలా అంటుంది! యీ భారతదేశంలో స్త్రీ అలా అనేందుకు యేమాత్రం వీలులేనేలేదు!"

"భేష్. మీరు చాలా గొప్పవారు. సరిగా గ్రహించారు. సరే వినండి: చనిపోయాక నాకు కలిగే అపఖ్యాతిని తలచుకునేసరికి నా గుండెలు పగిలిపోయినై. యీ జ్వరంతో నా ప్రాణాలను ఎంతమాత్రం పోగొట్టుకోకూడదని సంకల్పించాను. నా సంకల్పబలంవల్లనో ఔషధబలం వల్లనో నేను బ్రతికి బయటపడ్డాను. కాని ఆమెను పూర్వంలా నేను ప్రేమించలేకపోయ్యాను. యెలా ప్రేమించగలను? నా మరణానంతరం తిరిగి పెళ్ళిచేసుకుని మరొకనితో కులికేందుకు అంగీకరించిన ఆడదాన్ని ప్రేమించటం అసంభవం కాదా డాక్టరుగారూ?

"అసంభవమే!"

"భేష్ మీరు చాలా గొప్పవారు. సరిగా గ్రహించారు." తరువాత వినండి:

"ఆమెను బాధించాలనే కోరిక నాలో తలయెత్తింది. నా హృదయంలో చెలరేగిన అగ్నిజ్వాల ఆమెను బాధించటంతో కాని చల్లారదనుకున్నాను. ఆతరువాత ఆమె శరీరాన్ని యెన్నిసార్లు నేను హింసించానో చెప్పలేను. మానసికంగాకూడా అనేకసార్లు బాధపెట్టాను. ఒకనాడు అందమైన సినిమా నటుల ఫోటోలు కొన్నిటిని తెచ్చి ఆమెముందు పెట్టి "నేను చనిపోయాక నీవు పెళ్ళాడేందుకు వీళ్ళలో నీకు యెవరు నచ్చారో చెప్పమన్నాను!" ఇలానే ఆమెను మానసికంగా శారీరకంగా హింసించటం ప్రారంభించాను. చాలారోజులు ఆమె నా హింసను సహనంతో భరించింది. కాని ఆమె సహనం నాలో యేమీ మార్పు తేలేదు. పైగా మరింత హింసనే ప్రోత్సహించింది.

"తరువాత ఏమి జరిగింది?" అన్నాను.

"ఏమి జరిగిందో ఎలా చెప్పను డాక్టరుగారూ! నా అపఖ్యాతిని నేనే యెలా చెప్పుకునేది?

"ఆమె ఆత్మహత్య చేసుకోలేదు కద?" అని డాక్టరు ప్రశ్న.

"లేదు. అలా జరగలేదు. అలా జరిగితే నేను చాలా సంతోషించివుండేవాణ్ణి! నేను చనిపోతే యేమి జరుగుతుందనుకున్నానో అది బ్రతికివుండగానే జరిగింది. ఆమె మరొకనితో లేచిపోయి అతణ్ణి పెళ్ళాడింది. ఈ అపఖ్యాతితో సమాజంలో తలయెత్తి యెలా తిరిగేది? ఇంతకంటే చనిపోవటం మంచిదికాదా డాక్టరుగారూ?"

"అవును చాలా మంచిది! మీరు రేపు రండి. మీకు తగినమందు యేదో యీలోగా నేను నిర్ణయించి సిద్ధపరచివుంచుతాను. డబ్బుకూడా రేపే యివ్వవచ్చు" అంటూ ఆ నోట్లు అతని చేతికి అందించాను. అతడో నమస్కారంచేసి వెళ్ళిపోతోంటే "ఓరి నీచుడా!" అన్న పలుకు నా నోట వెలువడింది. అతడు నావంక తిరిగిచూచి మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. అంతే. అతడు మళ్లీ తిరిగి రానేలేదు.